బడిఈడు పిల్లలు.. బడిలోనే ఉండాలి



కారంచేడులో పుస్తకాలు అందిస్తున్న అధికారులు

అద్దంకి: బడి వయసు కలిగిన పిల్లలంతా తప్పనిసరిగాబడిలోనే ఉండాలని ఎంఈవో-2 బీ సుధాకర్ రావు అన్నారు. నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ బడి వయసు కలిగిన పిల్లలందరూ బడిలోన ఉండే విధంగా చూసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నేను బడికి పోతా అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామని చెప్పారు. దానిలో భాగంగా వచ్చే నెల 11వ తేదీ వరకు ప్రతి హేబిటేషన్‌లోని వెల్ఫేర్ అసిస్టెంట్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌లతో ఎన్యుమరేషన్ చేయించి పిల్లలు అందరూ బడిలో చేరునట్లు చేయాలని చెప్పారు. చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ కృష్ణకుమారి మాట్లాడుతూ స్త్రీలు అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలవాలని, మంచి పౌష్టికాహారం తీసుకోవాలని తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మాటలు విని ఉన్నత స్థాయికి ఎదగాలని చెప్పారు. హెచ్‌ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ మదర్ థెరిసా, సావిత్రిబాయి పూలే వంటి మహిళలను ఆదర్శంగా తీసుకుని చదవాలన్నారు. తరువాత ఇదే పాఠశాలలో గత సంవత్సరం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని పూజితకు ఎంఈవో బహుమతి ప్రదానం చేశారు. అదే విధంగా ఇంగ్లిషులో ఎక్కువ మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో గంగాధర్, వెల్ఫేర్ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అద్దంకి: బహుమతి అందిస్తున్న ఎంఈవో సుధాకర్‌రావు

కారంచేడు: బడిఈడు పిల్లలు ఉండాల్సింది పనిలో కాదని, మీ సమీప ప్రభుత్వ బడిలోనే ఉండాలని డిప్యూటీ తహసీల్దారు పీ సుశీల అన్నారు. శనివారం మండల పరిషత్ సమావేశ హాలులో నిర్వహించిన 'నేను బడికి పోతా' కార్యక్రమంలో ఆమె ఉపాధ్యాయులతో మాట్లాడారు. రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ద్వార బడి ఈడు పిల్లలు బడి బయట ఉంటే వారిని గుర్తించి వారిని బడుల్లో చేర్పించాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ పీ లక్ష్మీనారాయణ, ఎంఈఓలు ఎంవీ సత్యన్నారాయణ, మొలబంటి వెంకటేశ్వర్లు, సీనియర్ కాంప్లెక్స్ చైర్మన్ పద్మావతి, మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

ఘనంగా పోలేరమ్మ తల్లి తిరునాళ్లు

చీరాల టౌన్: మండలంలోని వాడరేవు తీరప్రాంత గ్రామంలో కొలువుదీరిన పోలేరమ్మ తల్లి 13వ శిడి మహోత్సవం, తిరునాళ్లు శనివారం నిర్వహించారు. తిరునాళ్ల సందర్భంగా అమ్మవారి దేవాలయాన్ని రంగురంగుల విద్యుత్‌దీపాలతో సుందరంగా అలంకరించి విశేష పూజలు చేశారు. సాయంత్రం శిడిమాను ఊరేగింపును భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పోలేరమ్మ అమ్మవారి తిరునాళ్ల సందర్భంగా విద్యుత్ ప్రభ, మ్యూజికల్ నైట్ ప్రదర్శన ఏర్పాటు చేశారు. వాడరేవుతో పాటుగా దానవాయిపేట, విజయలక్ష్మీపురం, పాపాయిపాలెం, వాకావారిపాలెం, కీర్తివారిపాలెం,పరిసర గ్రామాల నుంచి తిరునాళ్లను చూసేందుకు భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు. తిరునాళ్లలో అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న పోలేరమ్మ తల్లి

రామలింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు

బల్లికురవ: మండలంలోని కొణిదెన గ్రామంలో వేంచేసి ఉన్న బాల త్రిపుర సుందరీదేవి సమేత రామలింగేశ్వరుడి 14వ తిరునాళ్ల పదహారు రోజుల వేడుకలు శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ నెల 1వ తేదీ తిరునాళ్ల వేడుకలు నిర్వహించగా ఎన్నికల కోడ్ అమలులో ఉండగా పూజలకు, అన్నదానానికి పరిమితం చేశారు. 16 రోజుల పండగ వేడుకల్లో భాగంగా అర్చకులు గూడూరు మోహనశర్మచే ఉదయం స్వామివారికి పంచామృతాలతో అభిషేకం, అమ్మవారికి కుంకుమ పూజలు, ప్రత్యేక అలంకరణ చేపట్టారు. రాత్రికి ఆలయం వద్ద భారీ ఎలక్ట్రిక్ ప్రభతో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేపట్టారు. ఈ వేడుకల్లో గ్రామంతోపాటు పరిసర గ్రామాలోని భక్తులు పాల్గొన్నారు.



ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ ప్రభ

ప్రభుత్వ బడులే భవిష్యత్‌కు పునాదులు

కారంచేడు: మీ బిడ్డల బంగారు భవిష్యత్‌కు పునాదులుగా మీ సమీప ప్రభుత్వ పాఠశాలలే ఉన్నాయని ఎంఈవో ఎంవీ సత్యన్నారాయణ అన్నారు. శనివారం ఆయన మండల కేంద్రమైన కారంచేడు ఎన్‌టీఆర్ నగర్ ప్రాథమిక పాఠశాలను ఆయన తనిఖీ చేసారు. గత ఏడాదిలో ఉన్న విద్యార్థుల హాజరు, ప్రస్తుత సంవత్సర విద్యార్థుల హాజరు శాతంను ఆయన పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేరిప్పంచేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఆయన విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రావి పద్మావతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఆమోదం

చీరాల: చీరాల మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు అన్నారు. శనివారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో అజెండాలోని అంశాలపై కౌన్సిల్ చర్చ నిర్వహించారు. అజెండాలోని 1,2 అంశాలైన పీఎస్‌ఆర్ కాంప్లెక్సులోని ఖాళీ స్థలం లీజు విషయమై జరిగిన చర్చలో రెండు అంశాలను కౌన్సిల్ సభ్యులు అభ్యంతరాలు తెలపడంతో వాయిదా పడ్డాయి. అజెండాలోని మిగిలిన 9 అంశాలన్నింటిని కౌన్సిల్ ఆమోదించింది. పట్టణ పరిధిలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులు సత్వరమే జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

ఎరువులు, పురుగు మందుల ధరల పట్టిక తప్పనిసరి

మార్టూరు/జే.పంగులూరు: గ్రామాల్లోని ఎరువులు, పురుగు మందులు దుకాణాల వద్ద ధరల పట్టిక తప్పనిసరిగా ఉండాలని ఏడీఏ కేవీ శ్రీనివాసరావు అన్నారు. మార్టూరులోని ఆర్బీకేలో, జే.పంగులూరు మండల పరిధిలోని వెలుగు కార్యాలయంలో శనివారం ఏడీఏ ఆధ్వర్యంలో వీఏఏలు, డీలర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏడీఏ మాట్లాడుతూ ప్రతి డీలర్ స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్ మండల వ్యవసాయ అధికారిచే తప్పనిసరిగా ధ్రువీకరింపచేయాలన్నారు. అనంతరం ఏఓ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎరువుల దుకాణాల ఆవరణలో జీఎస్‌టీలో ఉన్న చిరునామా ప్రకారం ఎరువుల దుకాణం పేరు, డోర్ నంబర్‌తో సహా బోర్డ్, స్టాక్ బోర్డ్, ఎరువుల ధర పట్టిక అందరికి కనిపించే విధంగా అమర్చాలని తెలియజేశారు. ఆర్‌బీకే సిబ్బంది రైతులుకు అందుబాటులో ఉండి మట్టి నమూనాలు సేకరించి వాటి ఉపయోగాలు రైతులుకి తెలియ చేయాలన్నారు. పచ్చిరొట్ట విత్తనాలు రైతులకు సరఫరా చేయాలని తెలిపారు. కార్యక్రమంలో బాపట్ల డీఏఓ కార్యాలయం నుంచి టెక్నికల్ ఏవో తిరుమలరావు మాట్లాడుతూ స్టాక్ రిజిస్టర్ నిల్వలు, గోడౌన్‌లో ఉన్న నిల్వ, ఈపీఓఎస్ మిషన్ నిల్వలు ఎప్పటికప్పుడు వ్యత్యాసం లేకుండా సరిచూసుకోవాలన్నారు. తేడాలు కనిపిస్తే శాఖపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తెలిపారు. ఈ ఆర్‌బీకే సిబ్బంది, ఇన్‌పుట్ డీలర్‌లు పాల్గొన్నారు.

రక్తహీనతతో బాధపడుతున్న విద్యార్థినికి రక్తదానం

అద్దంకి రూరల్: రక్తహీనతతో బాధపడుతున్న విద్యార్థినికి శుక్రవారం రక్తదాన ప్రోత్సాహకుడు, అద్దంకికి చెందిన వినాయక మెడికల్స్ చుండూరి మురళీసుధాకరావు, శనివారం రక్త దానం చేశారు. రొంపిచర్ల మండలం అన్నవరప్పాడు గ్రామానికి చెందిన పరిమెళ్ల కోటేశ్వరరావు కుమార్తె సరిమెళ్ల సన్నిధి పదోతరగతి చదువుతోంది. కామెర్ల వ్యాధి వల్ల రక్తహీనతతో బాధపడుతూ రావినూతల వైద్యశాలలో చికిత్స పొందుతుండగా వైద్యులు బీ-పాజిటివ్ రక్తం కావాలని చెప్పారు. మురళీసుధాకర్ 40 సార్లు రక్తదానం చేశారు. తన ఆధ్వర్యంలో 423 రక్తదానాలు చేయించారు. ఈ సందర్భంగా రక్తదాతను పలువురు అభినందించారు.



రక్తదానం చేస్తున్న మరళీ సుధాకర్

క్లుప్తంగా

విత్తనాలు, ఎరువుల ఎంపికలో జాగ్రత్తలు అవవసరం

చినగంజాం: ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు విత్తనాలు, ఎరువులు ఎంపికల్లో జాగ్రత్తలు తీసుకోవాలని బాపట్ల వ్యవసాయ శాఖ ఏడీఏ టీ రత్న కుమారి అన్నారు చినగంజం మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో శనివారం వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతులను ఖరీఫ్ సాగుకు సమాయత్తం చేసే కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ సహాయకులు విత్తనాలు ఎరువులు దుకాణాల డీలర్లతో మండల వ్యవసాయ అధికారి కె భాస్కరరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు సాగుకు సన్నద్ధమవుతున్న తరుణంలో విత్తనాల ఎంపిక విషయంలోనూ ఎరువుల వాడకంలోనూ తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భూసార పరీక్షలను ఆధారం చేసుకొని ఎరువులను వాడాలని సూచించారు విత్తనాలను లైసెన్స్ కలిగిన దుకాణాల్లోనే కొనుగోలు చేయాలని ఆమె సూచించారు. పీఎం కిసాన్ ఈకేవైసీ చేయించుకోవాల్సిన వారిని వెంటనే ఈ-కేవైసీ చేయించాలని ఆమె సూచించారు. చీరాల ఏడీఏ బి ఎఫ్రాయం మాట్లాడుతూ ఎరువులు పురుగుమందులు విత్తనాలు కచ్చితమైన ధరలకే విక్రయించాలన్నారు. విత్తనాలను అమ్మటానికి ముందే 90% మొలక శాతం ఉండేలా చూడాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎరువులు విత్తనాల దుకాణాల డీలర్లు వ్యవసాయ సహాయకులు, రైతు భరోసా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

18 నుంచి గంగమ్మతల్లి సంబరాలు

వేటపాలెం: స్థానిక పాకనాటి వీధిలో వేంచేసియున్న గంగమ్మ తల్లి సంబరాలు ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు మూడు రోజులపాటు జరగనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 18న పోలేరమ్మ అమ్మ వారికి వడపప్పు నైవేద్యాలు చెల్లింపులు, 19న ఉదయం మహాలక్ష్మీ అమ్మ వారికి వడపప్పు, పానకాలు చెల్లింపు, సాయంకాలం నాగవరపమ్మకు వడపప్పు, పానకాలు చెల్లింపు జరుగుతుందన్నారు. 20న గంగమ్మ తల్లి ఊరేగింపు, వీరతాళ్ల సేవ కార్యక్రమంతో సంబరాలు ముగుస్తాయి.

వైభవంగా స్వామివార్లకు వసంతోత్సవం

మేదరమెట్ల: కొరిశపాడు మండలంలోని కృష్ణంరాజువారిపాలెం (రెడ్డిపాలెం) గ్రామంలో కొలువైయున్న వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణ వేడుకలు గతనెలాఖరులో ఘనంగా నిర్వహించారు. కల్యాణ వేడుకలు జరిగి పదహారు రోజులు అయిన సందర్భంగా దేవస్థానంలో స్వామివార్లకు వసంతోత్సవం ఊయల సేవ శనివారం భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సుందరంగా అలంకరించిన ఉత్సవమూర్తులకు భక్తులు అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాన్ని వీక్షించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పోలీసులకు ఎస్పీ వకుల్ జిందాల్ ప్రశంస





ఎస్పీ చేతుల మీదుగా అవార్డు, ప్రశంస పత్రం అందుకుంటున్న ఎస్సై జీవి చౌదరి, ఎస్సై తిరుపతిరావు

జే.పంగులూరు: 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలోని రేణింగవరం పోలీస్ స్టేషన్ పరిధిలో స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించిన రేణింగవరం ఎస్సై కేకే తిరుపతిరావును బాపట్ల ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించారు. ఈ మేరకు శనివారం ఆయన ఎస్పీ కార్యాలయంలో ఎస్సైకి అవార్డు, ప్రశంస పత్రంతో అభినందించారు. ఎన్నికల నిర్వహణలో ఎంతో కష్టపడి పనిచేసిన ప్రతి పోలీసును ఆయన అభినందిచారు.

యద్దనపూడి: యద్దనపూడి ఎస్సై జీవి చౌదరికి బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఘనంగా సత్కరించి అభినందించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించినందుకు శనివారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రశంస పత్రాన్ని, మెమొంటోను ఎస్సైకు అందజేశారు.




సీఐ రాజశేఖర్‌రెడ్డికి మెమొంటో ఇస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

మార్టూరు: సార్వత్రిక ఎన్నిల్లో భాగంగా కష్టపడి పనిచేసినందుకు మార్టూరు సీఐ ఎస్వీ రాజశేఖర్‌రెడ్డిని ఎస్పీ అభినందించారు.

అధిక బరువుతో అనేక అనర్థాలు

చీరాల టౌన్: అధిక బరువు కారణంగా చాలా రకాల అనారోగ్య సమస్యలకు కారణమని.. ప్రతి ఒక్కరూ వ్యాయామాలు చేస్తూ బరువు పెరగకుండా సమతుల్యమైన ఆహారాన్ని తీసుకోవాలని ప్రముఖ ప్లాస్టిక్, కాస్మోటిక్ సర్జన్ డాక్టర్ సునీతశంకర్ సూచించారు. పట్టణంలోని కామాక్షి కేర్ హాస్పిటల్‌లో శనివారం లైపోసెక్షన్ ఉచిత వైద్య శిబిరాన్ని హాస్పిటల్ ఎండీ తాడివలస దేవరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉచిత వైద్యశిబిరానికి హాజరైన 63 మందికి డాక్టర్ వైద్య పరీక్షలు చేసి పలు సూచనలు అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన అవాహన సదస్సులో వైద్యులు మాట్లాడుతూ వయసుకు తగిన బరువు కలిగి ఉండి సమతుల్యత, పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలన్నారు. కాస్మోటిక్, ప్లాస్టిక్ సర్జరీల గురించి వివరించారు. కార్యక్రమంలో వైద్యులు నవీన్‌కుమార్, వైద్య సిబ్బంది, హృద్రోగులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ సునీతశంకర్

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు



క్షతగాత్రుడు సుబ్బారావు

జే.పంగులూరు: రోడ్డు ప్రమాదంలో యువకునికి తీవ్ర గాయలైన ఘటన మండల పరిధిలోని పంగులూరు గ్రామంలో చిన్నమల్లవరం రోడ్డు మార్గంలో శనివారం జరిగింది. స్థానికుల వివరాల మేరకు.. బూదవాడ గ్రామానికి చెందిన నూతలపాటి సుబ్బారావు పంగులూరు గ్రామంలో పూటుగా మద్యం సేవించి తన మోపెడ్‌పై బూదవాడ గ్రామం బయలు దేరాడు. పంగులూరు గ్రామంలోని బీసీ కాలనీ వద్దకు వచ్చే సరికి బైక్ అదుపు తప్పి కింద పడిపోయాడు. ఈప్రమాదంలో సుబ్బారావుకు తలకు బలమైన గ్రామం అయ్యింది. కాళ్లకు అక్కడక్కడ రక్త గాయలయ్యాయి. క్షతగాత్రుడిని ఆసుపత్రికి పంపించేందుకు అందుబాటులో 108 లేకపోవడంతో గ్రామంలోని సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆటోలో తీసుకువెళ్లారు.

181 మందికి పింఛన్లు, బియ్యం పంపిణీ

చీరాల అర్బన్: ఆర్యవైశ్య అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ (ఆవోపా) ఆధ్వర్యంలో శనివారం దివ్యాంగులు, వృద్ధులకు పెన్షన్లు, బియ్యం పంపిణీ చేశారు. స్థానిక ఆవోపా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వికలాంగులు, వృద్ధులు మొత్తం 181 మందికి పెన్షన్లు, బియ్యం పంపిణీ చేసి భోజనం అందించారు. ఆవోపా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలు ఎంతో మందికి ఉపయోగపడ్డాయని ముఖ్య అతిథిగా హాజరైన గుగ్గిలం భూపతిరావు, లలితకుమారిలు కొనియాడారు. దాతల సహకారంతో ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఆవోపాను అభినందించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు చైర్మన్ మారుటూరి రాఘవేంద్రరావు, కార్యదర్శి కోడూరి ఏకాంబరేశ్వరబాబు, కోశాధికారి పేర్ల వెంకట రామయ్య పాల్గొన్నారు.

29న జాతీయ లోక్ అదాలత్

చీరాల రూరల్: స్థానిక కోర్టు భవన సముదాయంలో ఈనెల 29న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం. సుధ శనివారం తెలిపారు. జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోదగిన అన్ని సివిల్, క్రిమినల్ కేసులైన చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ, ప్రీ లిటిగేషన్ కేసులు, ప్రమాద కేసులు వంటి వాటిని రాజీమార్గంలో అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని ఆమె కక్షిదారులకు సూచించారు. లోక్ అదాలత్‌లో రాజీమార్గం ద్వారా పరిష్కరించిన సివిల్ కేసులలో కోర్టుల్లో చెల్లించిన ఫీజులను తిరిగి కక్షిదారులకు చెల్లిస్తామని చెప్పారు. రాజీమార్గంలో పరిష్కరించిన కేసులపై ఇతర కోర్టులకు వెళ్లే అవకాశం లేదన్నారు. లోక్ అదాలత్‌లో న్యాయమూర్తులు ఇచ్చిన తీర్పులే అంతిమ తీర్పులుగా పేర్కొన్నారు. కక్షిదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని న్యాయమూర్తి కోరారు.

డిగ్రీలో చేరేందుకు దరఖాస్తుల ఆహ్వానం



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్

అద్దంకి: కట్టా రామకోటేశ్వరరావు ప్రభుత్వ డిగ్రీ అండ్‌పీజీ కళాశాలలో ఈ విద్యా సంవత్సరంలో డిగ్రీలో చేరేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వీ మోహనరావు చెప్పారు. కళాశాలలో శనివారం ఆయన విద్యా కోర్సులను తెలిపే బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలో బీఎస్సీ (బోటనీ), మేథమేటిక్స్, కంప్యూటర్ సైన్స్, బీకాం కంప్యూటర్ కోర్సులు ఉన్నట్లు చెప్పారు. చేరగోరే విద్యార్థులకు కళాశాలలో దరఖాస్తులు అందజేస్తామని చెప్పారు. న్యాక్ గుర్తింపుతో అన్ని రకాల వసతులతో ఉన్న ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు చేరాలని కోరారు.

విత్తనాల దుకాణాల తనిఖీ



మన గ్రోమోర్‌లో రికార్డులు పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

జే.పంగులూరు: మండల పరిధిలోని పంగులూరు మన గ్రోమోర్ దుకాణాన్ని శనివారం ఇంటర్నల్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఎస్ రామోహన్‌రావు తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. పరిశీలనలో మన గ్రోమోర్ వారి వద్ద పత్తి విత్తనాలు సంబంధించి మూల ధ్రువీకణ పత్రం సరిగలేదని రూ. 25920 విలువ గల విత్తనాల అమ్మకాలు నిలుపుదల చేయాలన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులు, పురుగు మందుల దుకాణాలలో రికార్డులు సరిగా లేకున్న, నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. ఈ తనిఖీలో స్థానిక మండల వ్యవసాయాధికారి డి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.